నవభూమి
నల్లగొండ
అనుబంధం
09 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



## యువత క్రీడల్లో రాణించాలి

# కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ

**పెన్ పహాడ్, అక్టోబర్ 8 (నవభూమి)** మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండలో న్యూ స్టార్ బంజారా యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ వాలీబాల్ టోర్నమెంట్ టాస్ ఎగురవేసి ప్రారంభించారు. వివిద గ్రామాల నుండి యువ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంగరి గోపికృష్ణ మాట్లాడుతూ, యువత పక్కదారి పట్టకుండా మానసికంగా, శారీరకంగా ఉండేందుకు క్రీడా స్ఫూర్తి తప్పకుండా అలవరచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్, సైదా, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రజావాణి' దరఖాస్తులకు సత్వరం పరిష్కరించాలి



**భువనగిరి-నవభూమి :** 'ప్రజావాణి'లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 39 దరఖాస్తులను ఆయన తీసుకున్నారు. రెవెన్యూశాఖకు చెందిన 20, జిల్లా పంచాయతీ అధికారి 7, హౌసింగ్ డీఈఈ 2, జిల్లా ఎంప్లాయిమెంట్ 2, జిల్లా విద్యాధికారి 2, చేనేత జౌళిశాఖ 2, శిశు, సంక్షేమ గ్రామీణ అభివృద్ధి శాఖ, నీటిపారుదల శాఖ, జిల్లా పరిషత్ కార్యాలయానికి సంబంధించిన ఒక్కో దరఖాస్తు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గంగాధర్, బెన్‌షాలోమ్, డీఆర్వో శోభారాణి, డీఆర్డీవో నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్‌మోహన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డుకు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్యూర్‌మెంట్ బియ్యాన్ని య?థావిధిగా వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశా లు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కమిటీ పక్షాన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ హనుమంతు వినతి పత్రం అందజేశారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని రైతులు, సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చెక్క వెంకటేశ్, పాల్గొన్నారు. బస్వాపూర్ ప్రాజెక్టులో చేపలు పట్టుకొనే హక్కులు కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మార్కెటింగ్ సొసైటీ 88 మంది సభ్యులు కలెక్టర్‌ను కోరారు. బస్వాపూర్ రిజర్వాయర్ కోసం తమ జీవనాధారమైన సుమారు 220 ఎకరాలభూములను అతి తక్కువ ధరకు ఇచ్చి ఉపాధి కోల్పోయామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం మార్కెటింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల సత్యనారాయణ, పొన్నాల నర్సింహులు, ఉపాధ్యక్షుడు జెల్ల ఈదాలు, ముదిరాజ్ నాయకులు నాగరాజు, గణేష్, శేఖర్ పాల్గొన్నారు. యాదగిరిగుట్ట రూరల్: తప్పులు దొర్లకుండా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. మండలంలోని జంగంపల్లిలో సోమవారం డిజిటల్ సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.

## ధరల దడ

**కోదాడ-నవభూమి:** రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువు ల ధరలు చిన్న, మధ్యతరగతి వర్గాలకు దడపుట్టిస్తున్నాయి. సంపాదన మూరేడు, ఖర్చులు బారెడు చందంగా పరిస్థితులు మారాయని ఆయా వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. కుటుంబమంతా పనిచేసినా పెరుగుతున్న నిత్యావసర ధరలు మధ్యతరగతి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మధ్యతరగతి ప్రజలకు నెలనెలా వచ్చే ఆదాయానికి ఖర్చు తో పొంతన కుదరడం లేదు. పొద్దటి నుంచి సాయంత్ర వరకు తీరికలేకుండా పనిచేసినా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకురావడం భారంగా మారింది. పెరిగిన ఉల్లి, పంచదార, బియ్యం ధరలు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. గత నెల కిలో సాంబమసూరి బియ్యం ధర రూ.53 ఉం టే, ప్రస్తుతం రూ.65కు పెరిగింది.

## దుర్గాదేవి శరన్నవరాత్రుల

# భాగంగా దీపారాధన

◆ కుంకుమార్చన అన్నదానం











**భూదాన్ పోచంపల్లి** పురపాలక కేంద్రంలో మంగళవారం దుర్గాదేవి శరన్నవరాత్రుల సవరణలో భాగంగా మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ప్రకాష్ నగర్‌లో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అమ్మవారి రూపంతో కూడిన దీపాలంకరణతో చేయడంతో అమ్మవారి రూపంతో ఆ ప్రాంతమంతా వెలుగులు అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బడుగు మురళి, వలందాస్ మహేందర్, భారత శ్రీశైలం, రుద్ర చంద్రప్రకాష్, ప్రవీణ్ ,వెంకటేష్ ,తదితరులు ఉన్నారు ఓల్డ్ సిటీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారు పెద్ద సంఖ్యల మహిళా భక్తులు హాజరై అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అంకం సాయి ,ఓల్డ్ సిటీ దుర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పురపాలక కేంద్రంలోని దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాలింగాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా బిల్వదనాలు ,ఆవు పాలు తో స్వామివారికి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షులు సీత వెంకటేష్, గౌరవ సభ్యులు భోగా చంద్రశేఖర్, అధ్యక్షులు గుత్తికొండ మురళి, ఉపాధ్యక్షుల కేమ నరసింహ, ప్రేమ్ కుమార్, కార్యదర్శి దోర్నాల భావన రుషి, రాజ్ కుమార్ శ్రీనివాస్ సురేష్ విగ్నేష్ ,కేమ విష్ణు తదితరులు ఉన్నారు. రేవణపల్లి దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలుగా ఇరుగు మైపాల్ ,అంజలి, రావుల యాదగిరి, మంజుల, గడ్డం అశోక్ సబితా దంపతుల ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి హాజరై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలలో రవణపల్లి దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోదాసు అనిల్ ,కప్పల భాస్కర్, గౌడ్ నోముల ఉపేందర్ రెడ్డి రేగొండ సుదర్శన్ ,చంద్రశేఖర్, మైసగొని ప్రభు ,బలం రామకృష్ణ, చందు ,శ్రీకాంత్ ,అఖిల్ ,సన్నీ, యశ్వంత్ ,దుర్గ కమిటీ సభ్యులుతదితరులు ఉన్నారు.

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆకస్మిక తనిఖీ



**పెన్‌పహాడ్, అక్టోబర్ 8 (నవభూమి)** మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులకు గ్రామసభ ఆమోదం తప్పనిసరి అని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అప్పారావు అన్నారు.మండలం లో ఉపాధి హామీ కార్యాలయం ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అప్పారావు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చేపట్టిన 2021 ఆర్థిక సంవత్సరం నుండి2024 ఆర్థిక సంవత్సరం వరకు మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను కంప్లీట్ మోడ్ లోకి తీసుకురావాలని అన్నారు. ఈ క్రమంలో ఎదురవుతున్న సాంకేతిక పరమైన సమస్యలను మీ పరిధి లో అయ్యే వాటిని పరిష్కరించుకొని పనులను కంప్లీట్ మోడ్ లోకి తేవాలన్నారు , కానీ యెడల ఉన్నతాధికారుల దృష్టికి పంపుతామన్నారు , అదేవిధంగా మండలంలో చేపడుతున్న ప్రణాళిక ప్రక్రియ లో వర్కను గుర్తించి గ్రామసభ ఆమోదం తీసుకోవాలన్నారు ఈ పరిశీలనలో వారితో పాటు ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ రవి, ఈసీ మహేష్, ఏపిఎం అజయ్ నాయక్, టి ఏ లు ఏక స్వామి, బుచ్చన్న రామ్ కుమార్,వెంకటేశ్వర్లు, అనూష, సి ఓ లు నగేష్,సరోజ పాల్గొన్నారు

## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్టోబర్ 08,నవభూమి ,సూర్యాపేట జిల్లా:** తిరుమలగిరి మండల మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జాజిరెడ్డిగూడెం , మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు సంబంధించిన 30 లక్షలు విలువ చేసే 80 %జవీ=ఖీ% చెక్కులు పంపిణీ చేసిన, ఎమ్మెల్యే మందుల సామేలు కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంక రి జనార్ధన్ తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా సుదర్శన్రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 8:–** ప్రోగ్రెసివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఉపాధ్యాయుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదారాబాద్ శామీర్ పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పిఆర్టియు నూతన శాఖను ఎన్నుకున్నారు. సుదర్శన్రెడ్డి ఎన్ఎస్పి క్యాంపు మిర్యాలగూడ ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకై శక్తి వంచన లేకుండా కృషిచేస్తనన్నారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఫనికుమార్,ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షుడు మునగాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనుముల సైదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రవక్తను కించపరుస్తూ మాట్లాడిన నిందితుడిని శిక్షించాలని

# ముస్లింల ర్యాలీ

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 8:–** అంతిమ ప్రవక్త హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతినరసింగానంద్ సరస్వతిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జమైతే ఉల్మాయే హింద్ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మస్జిద్ అరాఫత్ నుండి జాతీయ పతాకాలు చేతబూని నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని, న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ సాగర్ రోడ్డు, రాజీవ్ చౌక్, కలాల్ వాడ గుండా సబ్ కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రవక్త జీవితాన్ని ముస్లైనీతారులు ఆదర్శ జీవితమని పేర్కొనగా కొంతమంది ప్రవక్తను కించ పరిచే విధంగా మాట్లాడటం దారుణమని సహించారానిదని అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్, ముఫ్తీ సలీం ఇస్హాక్, మౌలానా ఇద్రిస్, మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఎ. సమీఖాద్రీ, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, కౌన్సిలర్లు ఎం.ఎ.సలీం ఖాద్రి, ఎండీ. జాని క్రికెటర్, మోయిజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అజహర్, అఫ్జల్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయెబ్, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి





ఎండీ.గయాస్, అవాజ్ నాయకులు ఎండీ.ఆంజద్, బిఎంపి పట్టణ అధ్యక్షుడు ఎండీ. మోహ్సిన్, తదితరులు పాల్గొన్నారు.

### ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంచార్జిలు

# సౌకర్యాల కల్పనలో శ్రద్ధ చూపాలి

## ఎడిఎ దేవ్ సింగ్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 8:–** ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంచార్జీలు రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శ్రద్ధ చూపాలని స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో నిర్వహించిన సంయుక్త సమావేశంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి.దేవ్ సింగ్ ఐకెపి కేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనల మీద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఏడీఎ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, 30 టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలన్నారు. తాగునీటి సదుపాయం రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను గురించి సన్నరకం ధాన్యం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కలగకుండా ఉండాలని కోరారు. గ్రేడ్ ఎ ధాన్యం క్వింటాల్ ధాన్యం మద్దతు ధర రూ.2,320లు, సాధారణ రకం ధాన్యం ధర రూ.2,300లు





ఉందని అన్నారు. తేమ 17శాతం లోపు, తాలు 1 శాతం, తయారు కానీ ధాన్యం 3 శాతం, రంగుమారిన, పగిలిన ధాన్యం 5 శాతం లోపు ఉండాలని తెలిపారు. సమావేశంలో ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఏపిఎంలు కృష్ణమూర్తి, శేషయ్య, సిసి, ఏఈఓలు షఫీ, రమేష్, బిందు, గోపి, ఆఫ్రిన్ పాల్గొన్నారు

# ప్రజానీకానికి మెరుగైన రక్షిత మంచినీరందించాలి

### ఆర్ దబ్లుఎస్ డిఇఇలు వెంకట్ రెడ్డి, అన్వర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 8:–** ప్రజానీకానికి మెరుగైన రక్షిత తాగు నీరు అందించేందుకు గ్రామసహాయకులు పని చేయాలని ఆర్డబ్లుఎస్(మిషన్ భగీరథ) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకట్ రెడ్డి, ఎండీ.అన్వర్ లు కోరారు. మంగళవారం ఆర్ డబ్లు ఎస్ నుండి నియమింపబడ్డ గ్రామ మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెయిన్, డెలివరీ పైప్ లైన్లు తరచుగా లీకేజీలను వెంటనే గమనించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. హ్యాండ్ బోర్లు చెడి పోతే మరమ్మతులు చేసే విధానం చూపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిషర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఏఇఇలు మౌనిక. ఉమామహేశ్వరి, సిబ్బంది క్రాంతికుమార్, మధు, బ్రహ్మాచారిలు పాల్గొన్నారు.

# పేదల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 08** మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి.పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో 70 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా అట్టి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారాజరై బాధితులకు చెక్కులను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యమా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. ఆపదలో ప్రజలకు సీఎం రిఫండ్ పథకం ద్వారా ప్రభుత్వం తమవంతు భరోసాగేస్తుందని .పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం, బిసి సెల్ మండల అధ్యక్షులు మక్తల రమేష్ గౌడ్, మండల నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మక్తాల గోవర్ధన్,బాల మల్లేష్ యాదవ్, దోటి కుమార్ యాదవ్, గోరుగంటి రవీందర్, భూషణ్ గౌడ్, కంటే లింగస్వామి, రేవల్లి యాదగిరి, కోట సురేందర్,మునుకుంట్ల నరేష్, మేకల రామకృష్ణారెడ్డి, తోట బాబు, తిరుమలేష్, ఇట్ట మౌనిమహేష్, బసవ రెడ్డి, సంతోష్ యాదవ్, దాసర్ల జంగయ్య, బద్దం రాజేష్, తదితరులు ఉన్నారు.




# ధాన్యాన్ని మండల రైస్ మిల్లుల కేటాయించాలని వినతి

### అదనపు కలెక్టర్ బెన్ షో లోవ్ వినతి అందిస్తున్న సిపిఎం నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 08** మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో పండించిన పూర్తి ధాన్యాన్ని మండల రైస్ మిల్లు కేటాయించాలని భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వినతి పత్రిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట చంద్రారెడ్డి , కోటరామచంద్రారెడ్డిలో రైతులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ఇప్పటికే పండించిన ధాన్యాన్ని రైతులు ఐకెపి, పిఎస్ఈఎస్ కొనుగోలు కేంద్రాలలో తీసుకొచ్చారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని వారు కోరారు. మండల వ్యాప్తంగా 11 రైస్ మిల్లు ఉన్నాయని ధాన్యాన్ని పూర్తిగా నిల్వ చేసుకునే సామర్థ్యం ఉన్న బయటి ప్రాంతాలకు రైస్ మిల్లులో కేటాయించడంతో రైతుల పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి చర్యలు జరగకుండా మండల ధాన్యాన్ని పూర్తిగా మండల రైస్ మిల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, నాయకులు గొంగిడి వెంకట్ రెడ్డి, మన్నె పద్మా రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వారాల వెంకట్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మేకల నరసింహ, పాండు రెడ్డి, బాల్రెడ్డి, ధర్మారెడ్డి ,తదితరులు ఉన్నారు.

# యువకుల దృష్టి క్రీడలవైపు మళ్లించాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 8:–** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మంగళవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలసి వాలిబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలు అంతరించి పోతున్నాయన్నారు.శారీరక దారుఢ్యంతో పాటు మానసిక నైపుణ్యం పెంచే క్రీడలను యువకులకు నేర్పించాలన్నారు.తద్వారా యువకులు బలంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు.సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న విద్యార్థులను ఇలాంటి క్రీడలపై తమ దృష్టిని మల్లించాలని తల్లి తండ్రులను, పాఠశాలలను కోరుతున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





# ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా



**గుండాల–నవభూమి:** ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి బిక్కేరు వాగు వద్ద బ్రాహ్మణపల్లి–పారుపల్లి చెక్ డ్యాం వద్ద ప్రవహిస్తున్న గోదావరి జలాలలకు సోవ న్వారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రాంతానికి గోదావరి జలాలే శరణ్యమని, ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రప్పించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. రాష్ట్ర మంత్రుల చొరవతో గంధమల్ల రిజర్వాయర్ నుంచి గుండాల, ఆత్మకూరు మండలాలకు సాగు నీరు అందుతోందన్నారు. ఆలేరు ప్రాంతానికి సాగునీరు తెస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు గోదావరి జలాలు తీసుకువచ్చానని దీంతో తన కల సాకారం అయ్యిందన్నారు. చెరువులు, కుంటలు నిండడం వల్ల భూగర్భజలాలు పెంపొందుతాయని తద్వారా బోర్లు, బావుల్లో నీరు సమృద్ధిగా దొరుకుతాయన్నారు. ఆరు నెలల్లో బునాదిగాని కాలువ పనులు ప్రారంభించి ఆత్మకూరు మండలానికి సాగు నీరు అందివ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, నూనెముంతల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, గుండాల, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు ఏలూరి రాం రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు ద్యాప కృష్ణారెడ్డి, రావుల హరితాదేవి, తండ మంగమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉట్ల భిక్షం, మాజీ జడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, ఆల్డా మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, ఆల్డా మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరథ, ఎస్సీ సెల్ అ?ధ్యక్షుడు కుమ్మరికుంట్ల రాజరత్నం, తుమ్మ డెన్నీసరెడ్డి, మాజీ ఎంపీటీసీ బండ హంసమ్మ, నాయకులు అయిలయ్య, యాదగిరి, సిద్దయ్య, నాగేష్, మల్లేశం, నర్సింహాచారి హనుమంతు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.బ్రిడ్జిని తొలగించాలి యాదగిరిగుట్ట రూరల్ : స్థానిక సింహద్వారం ఎదుట నుంచి పాతగుట్ట రోడ్డు వరకు నిర్మించిన బ్రిడ్జిని తొలగించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కళ్లెపల్లి మహేందర్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం వల్ల గుట్టకు వచ్చిపోయే భక్తులు పట్టణంలో వాహనాలు నిలపకుండ నేరుగా వెళ్లిపోవడంతో బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న వ్యాపారులు నష్టపోతున్నారని తెలిపారు.

# చేపపిల్లల పంపిణీ షురూ

**యాదాద్రి, –నవభూమి:** సాగునీటి వనరులను నమ్ముకున్న మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసేందుకు అధికారు లు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం నుంచి జిల్లాలోని చెరువుల్లో చేపపిల్లలను వదిలేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి చెరువులో ప్రభుత్వ వి ప్ బీర్ల అయిలయ్య చేపపిల్లల ను వదిలి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.మత్స్యకారులకు ప్రభుత్వం ఏటా ఉచితంగా చేపపిల్లల ను పంపిణీ చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో ఈ పథకం అమలుకాగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో దీన్ని కొనసాగిస్తుందా? లేదా? అనే సందిగ్ధం ఉండేది. అయితే గతం లో మాదిరిగానే మత్స్యకారులకు వందశాతం సబ్సిడీపై చేపపిల్లలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగం నుంచి చేపలపిల్లల పంపిణీపై నివేదికలు కోరారు. అందుకు టెండర్ల ప్రక్రియ పూర్తికావడంతో మంగళవారం నుంచి చెరువుల్లో చేపపిల్లలను వదలనున్నారు.

